క్లుప్తంగా

టెట్ వెంటనే నిర్వహించాలి



నిజామాబాద్‌అర్బన్: ఉపాధ్యాయుల నియామకం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోతున్న డీఎస్సీ కంటే ముందు టెట్ నిర్వహించాలని రాష్ట్ర ఛాత్రోపాధ్యాయుల సంఘం, పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు గురువారం హైదరాబాద్‌లో రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి వెంకటేశం, పాఠశాల విద్యాశాఖ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. టెట్ పరీక్ష నిర్వహిస్తే, ప్రస్తుత విద్యార్థులకు, నిరుద్యోగులకు అవకాశం కల్పించినట్లు అవుతుందన్నారు. నాయకులు తరుణ్, అరవింద్, మహేష్, సాయితేజ, జీవన్, ప్రశాంత్, సర్వర్, ప్రేమ్ పాల్గొన్నారు.

పరీక్షల్లో ఒత్తిడికి గురికావద్దు



మోపాల్(నిజామాబాద్‌రూరల్): విద్యార్థులు పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికావద్దని డిచ్‌పల్లి ఎస్‌కే రహమాన్ బీ. ఎడ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ సెక్రటరీ, సైకాలజిస్ట్ సునీత తెలిపారు. మోపాల్ కేజీబీవీలో గురువారం మహిళ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో జీవన నైపుణ్యాలు, మానసిక ఆరోగ్యం, మార్గదర్శక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో ఆహార, జీవన శైలి మార్చుకోవాలని సూచించారు. కేజీబీవీ ఎస్‌ఓ సుప్రజ, జెండర్ స్పెషలిస్ట్ ప్రాజెక్ట్ సూపర్‌వైజర్ సంధ్య, జిల్లా మిషన్ కో ఆర్డినేటర్ స్వప్న, కవిత, పుష్ప పాల్గొన్నారు.

ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం



సుభాష్‌నగర్: నగరంలోని దేవీ థియేటర్ చౌరస్తాలో గురువారం ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి బీజేపీ ఓబీసీ మోర్చా నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు. బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్‌కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించడంతో మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించినట్లు ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మాదాను స్వామి యాదవ్ తెలిపారు. అర్బన్ కన్వీనర్ గిరిబాబు, నాయకులు రాగి నారాయణ యాదవ్, మారుతి, నరేష్, రాజకుమార్, లక్ష్మణ్ గౌడ్, హన్మండ్లు, నాయీ గంగాధర్, ఓంకార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



డిచ్‌పల్లి: అపరిచిత వ్యక్తుల మాటలను నమ్మి ప్రజలు వారి చేతిలో మోసపోవద్దని, అప్రమత్తంగా ఉండాలని డిచ్‌పల్లి సీఐ మల్లేష్ సూచించారు. డిచ్‌పల్లి సీఐ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల డిచ్‌పల్లి, ఇందల్వాయి, జక్రాన్‌పల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో సెంబర్ ప్లేట్లు లేని బైక్‌లపై కొందరు గుర్తుతెలియని దుండగులు సంచరిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు సంచరిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సీసీ కెమెరాల మేరకు త్వరలోనే గ్రామాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు.

ఆటంకాలు సృష్టించడం సరికాదు

ఖలీల్‌వాడి: ప్రొఫెసర్ కోదండరాం, జర్నలిస్టు అమర్ అలీఖాన్‌లను ఎమ్మెల్సీలుగా కాకుండా బీఆర్‌ఎస్ పార్టీ ఆటంకాలు సృష్టించడం సరికాదని సీపీఐ రాష్ట్ర నాయకులు కంజర భూమయ్య పేర్కొన్నారు. నగరంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత పది సంవత్సరాల కాలంలో బీఆర్‌ఎస్ తెలంగాణ ఉద్యమకారులను మరిచిపోయిందన్నారు. ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి ఉద్యమకారులను గుర్తిస్తుంటే, బీఆర్‌ఎస్ అడ్డుపడటం సరికాదన్నారు. వెంటనే హైకోర్టులో వేసిన పిటిషన్‌ను బీఆర్‌ఎస్ నేతలు వెనక్కు తీసుకోవాలన్నారు. నాయకులు సుధాకర్, రఘురాం ఉన్నారు.

రేపు టాలెంట్ టెస్ట్

డిచ్‌పల్లి: తెలంగాణ సోషల్ స్టడీస్ ఫోరం ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ ను ఈ నెల 3న నిర్వహిస్తున్నట్లు ఫోరం అధ్యక్షుడు ఎస్.మునీందర్ గురువారం తెలిపారు. నగరంలోని కవిత కాంప్లెక్స్‌లో ఉన్న ఎస్‌ఎస్‌ఆర్ డిగ్రీ కళాశాలలో ఈ టెస్ట్ ఉంటుందన్నారు. ఆసక్తి గల విద్యార్థులు తమ గైడ్ టీచర్స్‌తో కలిసి సకాలంలో పరీక్షకు హాజరు కావాలని సూచించారు. వెంకటేశం రెడ్డి, రవీంద్రకుమార్, జగదీశ్ ఉన్నారు.

జీపీ పాలకవర్గాలకు సన్మానాలు



సిరికొండ మండలకేంద్రంలో సర్పంచులతో ఎంపీపీ, ఎంపీటీసీలు



మంచిప్పు పాలకవర్గాన్ని సన్మానిస్తున్న నాయకులు

మోపాల్/ఇందల్వాయి/జక్రాన్‌పల్లి/సిరికొండ: గ్రామాల్లో జీపీ పాలకవర్గాల పదవీకాలం ముగిసింది. ఈసందర్భంగా నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని పలు మండలాలు, గ్రామాల్లో సర్పంచులకు, పాలకవర్గ సభ్యులకు గురువారం నాయకులు, గ్రామస్తులు సన్మానం చేశారు. అనంతరం గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి, ఎదురైన అనుభవాలను గ్రామస్తులతో పంచుకున్నారు. ఐదేళ్లపాటు సహకరించిన ప్రతిఒక్కరికి పాలకవర్గ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. జక్రాన్‌పల్లి మండలంలోని అర్గుల్ సర్పంచ్ గోర్త పద్మ, ఉపసర్పంచ్ గోర్త రాజేందర్‌లకు గౌరవ, మేకల పెంపకందారుల సంఘం సభ్యులు గొర్రె, మేకపిల్లలను బహూకరించారు. వారు ఐదు సంవత్సరాల పదవిని దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా గొర్రె, మేక పిల్లలను అందజేశారు. గొర్రె మేకల పెంపకందారుల సంఘం సభ్యులు బాజన్న, ముత్తెన్న, చిన్నారెడ్డి, నందయాదవ్, చంద్రయ్య, పోతన్న, సంతోష్, ఎంపీపీ రమేష్ నాయక్, బీఆర్‌ఎస్ నాయకులు, సిరికొండ ఎంపీపీ సంగీతాఖండర్, వైస్ ఎంపీపీ రాజన్న, సిరికొండ సొసైటీ చైర్మన్ గంగారెడ్డి, ఎంపీడీవో లక్ష్మీప్రసాద్, ఎంపీటీసీలు గంగారం, గంగవ్వ, ఏలేటి హైమద్‌హుస్సేన్, సాయినాథ్, హర్షత్, లక్ష్మీపతి, లక్ష్మీనారాయణ, నారాయణరెడ్డి ఉన్నారు.



న్యాల్‌కల్ గ్రామంలో..



నల్లవెల్లి గ్రామంలో..



అర్గుల్ గ్రామంలో..

మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలి

డిచ్‌పల్లి: స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ లాంటి మహనీయుల జీవితాలను యువత ఆదర్శంగా తీసుకుని, దేశభక్తిని అలవర్చుకోవాలని తెలంగాణ యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ వాసం చంద్రశేఖర్ పేర్కొన్నారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) తెలంగాణ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'యువజన వారోత్సవాలు' గురువారం ముగిశాయి. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థి దశ నుంచే క్రీడాపోటీల్లో పాల్గొనడం వల్ల యువతలో ఉన్న నైపుణ్యత వెలికితీస్తుందన్నారు. ఏబీవీపీ పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు రెంజర్ల నరేష్, రాష్ట్ర కార్యదర్శి రూప్సింగ్ మాట్లాడుతూ.. స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్‌ల జయంతి సందర్భంగా జనవరి మొదటి వారంలో యువజన వారోత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం వారు విజేతలకు బహుమతులు అందజేశారు. నాయకులు శివ, మనోజ్ కుమార్, నాగరాజు, గౌడరు వెంకటకృష్ణ, నర్సయ్య, సాయికుమార్, సాయికృష్ణ, అనిల్, హరికృష్ణ, ప్రమోద్, సచిన్, సురేష్, నరేష్, మహేష్, సతీష్ ఉన్నారు.



బహుమతులు అందజేస్తున్న అసోసియేట్ ప్రొఫెసర్ చంద్రశేఖర్, ఏబీవీపీ ప్రతినిధులు

అమరుల ఆశయ సాధనకు కృషి చేయాలి



మోపాల్(నిజామాబాద్‌రూరల్): అల్లూరి, భగత్‌సింగ్, ఆజాద్ చంద్రశేఖర్ ఆశయ సాధనకు యువత కృషి చేయాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ పిలుపునిచ్చారు. మోపాల్‌లో గురువారం పీడీఎస్‌యూ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో వేముంపల్లి కిరణ్‌కుమార్ వర్ధంతి సందర్భంగా మండలస్థాయి కబడ్డీ, స్కిప్పింగ్, మ్యూజికల్ చైర్, బీడీలు చేయడం, తదితర పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈసందర్భంగా వనమాల కృష్ణ మాట్లాడుతూ.. సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, దోపిడీ, పీడనలకు వ్యతిరేకంగా కిరణ్ పోరాడారని గుర్తుచేశారు. సర్పంచ్ క్యాతం రవి, ఉపసర్పంచ్ ధ్యాప రవి, పీడీఎస్ చైర్మన్ గ్యాదె జనార్దన్, నాయకులు దమ్మిడి గంగాధర్, నాయకులు వెంకన్న, సాయాగౌడ్, దండు గంగమల్లు, ముస్కె సుధాకర్, కర్క గంగారాం, మురళీ, నాయయ, చిన్న గంగులు, కర్నాటి సంధ్యారాణి, అమూల్య, లలిత, కర్క గణేష్, అఫ్జల్, నవీన్, దండు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యల పరిష్కారానికి కృషి

నిజామాబాద్‌రూరల్: అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం, రెగ్యులరైజ్ కోసం రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి న్యాయం జరిగేలా చూస్తామని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్ పేర్కొన్నారు. మండలంలోని శ్రీనగర్ గ్రామంలో గురువారం అంగన్‌వాడీ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా సంఘం ఆధ్వర్యంలో అంగన్‌వాడీ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి అలుక కిషన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వానికి సంపూర్ణ సహకారాన్ని అందజేసి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడతామన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల విషయాన్ని ప్రస్తావిస్తూ, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన సాలరీస్, గత 18 నెలలుగా పెండింగ్‌లో ఉన్న సప్లమెంటరీ పేమెంట్స్ అన్ని సకాలంలో మంజూరు చేయాలని కోరారు. అనంతరం అలుక కిషన్, సభ్యులను వారు సన్మానించారు. టీఎన్జీవో ప్రతినిధులు నేతికుంట శేఖర్, పోలశ్రీనివాస్, సతీష్, ఆకుల ప్రసాద్, సర్పంచ్ సురేందర్‌రెడ్డి, గంగా కిషన్, జాఫర్ హుస్సేన్, జాకీర్ హుస్సేన్, సంజీవయ్య, ఉమా కిరణ్, సతీష్, అంగన్‌వాడీ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు తార, జిల్లా కార్యదర్శి అనురాధ, ఉద్యోగులు పాల్గొన్నారు.



టీఎన్జీవోస్ నాయకులను సన్మానిస్తున్న అంగన్‌వాడీ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

ఆర్యవైశ్యులు సేవకు మారు పేరు

- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ



ధన్‌పాల్ దంపతులను సన్మానిస్తున్న ఆర్యవైశ్య మహాసభ సభ్యులు

సుభాష్‌నగర్: ఆర్యవైశ్యులంటేనే సేవకు మారు పేరని, హిందూ ధర్మాన్ని రక్షిస్తూ సమాజ సేవ చేయడంలో ముందుంటారని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. హైదరాబాద్‌లోని కర్మాన్‌ఘాట్ శ్రీలక్ష్మీ కన్వెన్షన్‌లో గురువారం రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా మాజీ మంత్రి టీజీ వెంకటేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆర్యవైశ్య నుంచి ఎన్నికైన ఏకైక ఎమ్మెల్యే నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అని అన్నారు. అనంతరం ధన్‌పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ.. ఆర్యవైశ్యులను ఏ ప్రభుత్వం ఆదుకోలేదని, ప్రధాని మోదీ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కల్పించారని గుర్తుచేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ, మాజీ రాజ్యసభ సభ్యులు గిరీష్ సంఘీ, బీజేపీ రాష్ట్ర నాయకులు బిగాల ప్రవీణ్, మహాసభ నాయకులు జితేందర్ శర్మ, రంగా నర్సింహా గుప్తా, నాగోళ్ల లక్ష్మీనారాయణ, ప్రభాకర్, సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం



డిచ్‌పల్లి: మండలకేంద్రంలోని విక్టరీ హైస్కూల్ 35వ వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ సుజాత సురేష్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు ప్రదర్శించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్స్ ప్రారంభం



డిచ్‌పల్లి: ఘనపూర్ గ్రామంలోగల శివాలయంలో గురువారం ఎంపీటీసీ సవిత రామకృష్ణ హైమాస్ట్ లైటింగ్ ప్రారంభించారు. కాంగ్రెస్ నాయకులు పాడ్మల, రాజేశ్వర్ హైమద్, లింబాద్రి, భజేందర్, వీడీసీ ప్రతినిధులు గణేష్‌రెడ్డి, శేఖ, విజయ్, జగదీష్, గంగాధర్, సాయిలు టీఎస్, యువకులు సాయినాథ్, రాజు భయ్, గన్నెస్వర్ దేవేందర్ పాల్గొన్నారు.

త్రైక్వాండో క్రీడాకారుడికి సన్మానం



సిరికొండ: మండలంలోని లొంకతండాకు చెందిన అంతర్జాతీయ త్రైక్వాండో క్రీడాకారుడు వినోద్‌నాయక్‌ను గురువారం బంజారా శక్తి మూమెంట్ నాయకులు సన్మానించారు. వినోద్‌నాయక్ ఇటీవల థాయిలాండ్‌లో జరిగిన అంతర్జాతీయ స్థాయి త్రైక్వాండో పోటీల్లో రజత పతకం సాధించారు. దీంతో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు రవినాయక్, రమేష్ నాయక్ వినోద్‌ను సన్మానించారు. ప్రవీణ్‌నాయక్, శరత్‌నాయక్ పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ



ధర్పల్లి: ధర్పల్లి సీఐగా భిక్షపతి గురువారం బాధ్యతలు తీసుకున్నారు. ఇది వరకు ఇక్కడ పనిచేసిన సైదా బదిలీపై గద్వాలకు వెళ్లారు. ఆయన స్థానంలో సిద్దిపేటలో కమ్యూనికేషన్‌లో సీఐగా పనిచేస్తున్న భిక్షపతి బదిలీపై వచ్చారు. కార్యాలయ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు.

ఢిల్లీకి తరలిన పీడీఎస్‌యూ నాయకులు



నిజామాబాద్‌అర్బన్: ఈనెల 3న ఢిల్లీలో నిర్వహించనున్న ధర్నాలో పాల్గొనడానికి గురువారం నిజామాబాద్ పీడీఎస్‌యూ నాయకులు ఢిల్లీకి బయలుదేరారు. నాయకులు జన్నారపు రాజేశ్వర్, కార్తిక్, సంతోష్, రవీందర్, వంశీ, నిఖిల్, రామకృష్ణ, మనోజ్, నిశాంత్ తదితరులు ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



నిజామాబాద్‌నాగారం: నగరంలో గురువారం జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను ఒలింపిక్ సంఘం కార్యదర్శి ఈగ సంజీవరెడ్డి ఆవిష్కరించారు. సంఘం ప్రతినిధులు విద్యాసాగర్‌రెడ్డి, సురేందర్, రాజేందర్, వెంకటేష్, ఈశ్వరరావు, సునీత, శ్యామ్, నరేందర్, అనురాధ, శ్రీలత, అబ్బు ఈథాన్, నరేంద్ర, నరేంద్రచారి, కవిత, భూపతి, మధుసూదన్, సురేష్, సంజీవరెడ్డి, జైపాల్, ప్రశాంత్ పాల్గొన్నారు.

జాతీయస్థాయి ఉపకార వేతనానికి ఎంపిక



సిరికొండ: తపాలా శాఖ ఆధ్వర్యంలో దీన్‌దయాళ్ స్పర్ష్ యోజన ద్వారా నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబర్చి సిరికొండ సత్యశోధక్ పాఠశాల విద్యార్థి నవ్యశ్రీ జాతీయ ఉపకార వేతనానికి ఎంపికైంది. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ నర్సయ్య గురువారం విద్యార్థినిని అభినందించారు. ఉపాధ్యాయులు గంగారెడ్డి, లింగం, రవి పాల్గొన్నారు.

జిల్లా ఒలింపిక్ సంఘం అసోసియేట్ ఉపాధ్యక్షుడిగా సంజీవరెడ్డి ఎన్నిక



నిజామాబాద్‌నాగారం: జిల్లా ఒలింపిక్ సంఘం అసోసియేట్ ఉపాధ్యక్షుడిగా గాదరి సంజీవరెడ్డిని ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు ఈగ సంజీవరెడ్డి తెలిపారు. నగరంలోని టీఎన్జీవోస్ భవన్‌లో జిల్లా ఒలింపిక్ కార్యవర్గ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి ఎంపికపై జిల్లా సెపక్ తక్రా అధ్యక్షుడు శేక్ వేణు, ఉపాధ్యక్షులు గద్దం నవీశ్‌రెడ్డి, దీపిక, బ్యాంక్ గంగారెడ్డి, సంయుక్త కార్యదర్శులు గణేష్, మీసాల ప్రశాంత్ కుమార్, కార్యనిర్వహణ కార్యదర్శి బాణాల బాగారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

పాఠశాలల తనిఖీ



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని పలు పాఠశాలలను గురువారం డీఈవో దుర్గాప్రసాద్ తనిఖీ చేశారు. కుమార్‌గల్లీ, గౌతమ్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలను డీఈవో సందర్శించి, విద్యార్థులతో మాట్లాడారు. మధ్యాహ్న భోజనం నాణ్యంగా అందించాలని సిబ్బందికి సూచించారు. హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు ఉన్నారు.

సమాచారం..

నేడు నగరంలో విద్యుత్ అంతరాయం

నిజామాబాద్‌నాగారం: నగరంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ టౌన్ 3 దేవేంద ఒక ప్రకటనలో తెలిపారు. పవర్ హౌస్ సబ్‌స్టేషన్ నాగారం సెక్షన్ పరిధిలో ఫీడర్ లైన్లకు మరమ్మ తులు చేపట్టడంతో నేడు ఉదయం 8.00 గంటల నుంచి 11.00 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. నాగారం, రాజీవ్ గృహకల్ప నాగారం, పూజారి కాలనీ, డంపింగ్ యార్డ్, 80 క్వార్టర్స్, 300 క్వార్టర్స్, డ్రైవర్స్ కాలనీ, బీడీ వర్కర్స్ కాలనీ ప్రాంతాలలో విద్యుత్ కోత ఉంటుందన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్స్‌డ్	180
	(కిలోకు)	లైవ్	160
స్కిన్‌లెస్	220	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	24	50	గాజరుగడ్డ	45	60
బెండకాయ	60	80	పచ్చిమిర్చి	40	70
బీరకాయ	50	80	దోసకాయ	20	40
దొండకాయ	45	60	ఆలుగడ్డ	15	30
బీర్నీసుకాయ	30	60	గోబిగడ్డ	20	40
కాకరకాయ	60	80	గోబిపువ్వు	20	40
వంకాయ	25	50	బీట్‌రూట్	25	50
పాలకూర	10	20	కరివేపాకు	60	80
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	30	50
పుదీనా	40	60	చిక్కుడుకాయ	30	60
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	64,700	వెండి (కిలో)	76,500
22 క్యారెట్స్	59,662		

– నిజామాబాద్ బిజినెస్

కేసీఆర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే



నిజామాబాద్‌నాగారం: హైదరాబాద్‌లో గురువారం అసెంబ్లీ స్పీకర్ సమక్షంలో గజ్వేల్ ఎమ్మెల్యేగా బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ ప్రమాణస్వీకారం చేశారు. ఈసందర్భంగా ఆయనను నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్తా కలిసి, శుభాకాంక్షలు తెలిపారు.

ఇంటి యజమానులు అనుమతి తీసుకోవాలి

ఖలీల్ వాడి: గల్ఫ్, పాస్‌పోర్ట్, ట్రావెల్స్ ఏజెంట్లకు ఇల్లు కిరాయికి ఇచ్చే ముందు సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో ఇంటి యజమానులు అనుమతి తీసుకోవాలని సీపీ కల్మేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. వారికి సంబంధించిన వివరాలను ఇంటి యజమాని తీసుకోవాలని ఆయన తెలిపారు.

నియామక ఉత్తర్వులు ఇప్పించాలి



సుభాష్‌నగర్: రాష్ట్రంలో 61 ఏళ్లు నిండిన వీఆర్‌ఏల వారసులకు నియామకపు ఉత్తర్వులు ఇప్పించాలని వీఆర్‌ఏలు డిమాండ్ చేశారు. ఈమేరకు రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా గురువారం అదనపు కలెక్టర్ యాదిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. అంతకుముందు కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 3797, జిల్లాలో 401 మంది వీఆర్‌ఏలకు 61 ఏళ్లు నిండాయన్నారు. వారి వారసులకు చదువులను బట్టి జూనియర్ అసిస్టెంట్, రికార్డ్ అసిస్టెంట్, ఆటెండర్ క్యాడర్ నిర్ణయించి గతేడాది జులై 24న జీవో వెలువడిందని తెలిపారు. ఆరునెలలు కావస్తున్నా.. నియామక ఉత్తర్వులు ఇవ్వలేదని, దీంతో మానసికంగా, శారీరకంగా ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. 40 ఏళ్ల గ్రామస్థాయిలో రెవెన్యూ శాఖలో విధులు నిర్వహించామని, అనారోగ్యం కారణంగా విధులు నిర్వహించ లేకపోతున్నామని వివరించారు. జీవో ప్రకారం తమ వారసులకు ఉద్యోగాల నియామకపు ఉత్తర్వులు ఇప్పించాలని కోరారు. కార్యక్రమంలో వీఆర్‌ఏలు పెంటయ్య, ఆనంద్, పోశెట్టి, భూషణం, పోశెట్టి, గంగారాం, నీరడి భూమన్న, పెద్ద పోశెట్టి, పెంటవ్వ, గంగారాం, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

ఏఐసీటీఈ అనుమతులు తప్పనిసరి

తెయూ(డిచ్‌పల్లి): అన్ని కళాశాలలకు ఏఐసీటీఈ అనుమతులు తప్పనిసరి అని అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య ఘంటా చంద్రశేఖర్ అన్నారు. తెయూలో అన్ని కళాశాలల ప్రిన్సిపాళ్లతో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాత కొత్త కళాశాలలు ఏఐసీటీఈ గడువు ఈ నెల 7 వరకు పొడిగించినట్లు తెలిపారు. ఏఐసీటీఈ అనుమతులు లేని కళాశాలలకు వచ్చే ఏడాది నుంచి అనుబంధ గుర్తింపు ఇచ్చే ప్రసక్తే లేదన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్ (తెలుగు) - 10.30, 1.30, 4.30, 7.30, 10.30
స్క్రీన్-2	కిస్మత్ (తెలుగు) - 10.30, గేమ్ ఆన్ (తెలుగు) 1.25, హ్యాపీ ఎండింగ్ (తెలుగు) 4.30, ధీర (తెలుగు) 7.20, బూట్‌కట్ బాలరాజు (తెలుగు) 10.20
స్క్రీన్-3	ధీర (తెలుగు) -10.40, హనుమాన్ (తెలుగు) - 1.30, 4.30, 7.30, 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్ (తెలుగు) - 12.20, 6.50, ఫైటర్ (హిందీ) -3డీ- 3.15, 9.45
స్క్రీన్-2	ఫైటర్ (హిందీ) -3డీ- 11.45, హనుమాన్(హిందీ) -3.20, 6.40, 10.00
స్క్రీన్-3	కిస్మత్ (తెలుగు) - 10.40, గేమ్ ఆన్ (తెలుగు) 4.35, అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్ (తెలుగు)-10.40
స్క్రీన్-4	ధీర (తెలుగు) - 10.25, 7.20 బూట్‌కట్ బాలరాజు (తెలుగు) - 4.10, కిస్మత్ (తెలుగు) 10.00
దేవి	హనుమాన్ (తెలుగు)
నటరాజ్	కిస్మత్ (తెలుగు)
లలితామహల్	గుంటూరు కారం(తెలుగు)
విజయ్	అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్ (తెలుగు)

క్లుప్తంగా

టెట్ వెంటనే నిర్వహించాలి



నిజామాబాద్‌అర్బన్: ఉపాధ్యాయుల నియామకం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోతున్న డీఎస్సీ కంటే ముందు టెట్ నిర్వహించాలని రాష్ట్ర ఛాత్రోపాధ్యాయుల సంఘం, పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు గురువారం హైదరాబాద్‌లో రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి వెంకటేశం, పాఠశాల విద్యాశాఖ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. టెట్ పరీక్ష నిర్వహిస్తే, ప్రస్తుత విద్యార్థులకు, నిరుద్యోగులకు అవకాశం కల్పించినట్లు అవుతుందన్నారు. నాయకులు తరుణ్, అరవింద్, మహేష్, సాయితేజ, జేకస్, ప్రశాంత్, సద్విక్, ప్రేమ్ పాల్గొన్నారు.

పరీక్షల్లో ఒత్తిడికి గురికావద్దు



మోపాల్(నిజామాబాద్‌రూరల్): విద్యార్థులు పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికావద్దని డీడబ్ల్యూవో ఎస్‌కే రసూల్ బీ, ఏఆర్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ, సైకాలజిస్ట్ సునీత తెలిపారు. మోపాల్ కేజీబీవీలో గురువారం మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో జీవన నైపుణ్యాల, మానసిక ఆరోగ్యం, మార్గదర్శక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో ఆహార, జీవన శైలి మార్చుకోవాలని సూచించారు. కేజీబీవీ ఎస్‌ఓ సుప్రజ, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సూపర్‌వైజర్ నందిని, జకీరా, స్వరూప, జిల్లా మిషన్ కో ఆర్డినేటర్ స్వప్న, కవిత, పుష్ప పాల్గొన్నారు.

ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం



సుభాష్‌నగర్: నగరంలోని దేవీ థియేటర్ చౌరస్తాలో గురువారం ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి బీజేపీ ఓబీసీ మోర్చా నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు. బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్‌కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించడంతో మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించినట్లు ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మాదాసు స్వామి యాదవ్ తెలిపారు. అర్బన్ కన్వీనర్ గిరిబాబు, నాయకులు రాగి నారాయణ యాదవ్, మారుతి, నరేష్, రాజ్‌కుమార్, లక్ష్మణ్ గౌడ్, హన్మండ్లు, నాయీ గంగాధర్ ఓంకార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



డిచ్‌పల్లి: అపరిచిత వ్యక్తుల మాటలను నమ్మి ప్రజలు వారి చేతిలో మోసపోవద్దని, అప్రమత్తంగా ఉండాలని డిచ్‌పల్లి సీఐ మల్లేష్ సూచించారు. డిచ్‌పల్లి సీఐ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల డిచ్‌పల్లి, ఇందల్వాయి, జక్రాన్‌పల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో నెంబర్ ప్లేట్లు లేని బైక్‌లపై కొందరు గుర్తుతెలియని దుండగులు సంచరిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు సంచరిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సీపీ ఆదేశాల మేరకు త్వరలోనే గ్రామాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు.

ఆటంకాలు సృష్టించడం సరికాదు

ఖలీల్‌వాడి: ప్రొఫెసర్ కోదండరాం, జర్నలిస్టు అమర్ అలీఖాన్‌లను ఎమ్మెల్సీలు కాకుండా బీఆర్ఎస్ పార్టీ ఆటంకాలు సృష్టించడం సరికాదని సీపీఐ రాష్ట్ర నాయకులు కంజర భూమయ్య పేర్కొన్నారు. నగరంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత పది సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ తెలంగాణ ఉద్యమకారులను మరిచిందన్నారు. ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి ఉద్యమకారులను గుర్తిస్తుంటే, బీఆర్ఎస్ ఆటంకాలు పెట్టడం సరికాదన్నారు. వెంటనే హైకోర్టులో వేసిన పిటిషన్‌ను బీఆర్ఎస్ నేతలు వెనక్కు తీసుకోవాలన్నారు. నాయకులు సుధాకర్, రఘురాం ఉన్నారు.

రేపు టాలెంట్ టెస్ట్

డిచ్‌పల్లి: తెలంగాణ సోషల్ స్టడీస్ ఫోరం ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ ను ఈ నెల 3న నిర్వహించనున్నట్లు ఫోరం అధ్యక్షుడు ఎన్.మురళీధర్ గురువారం తెలిపారు. నగరంలోని కవితా కాంప్లెక్స్‌లో ఉన్న ఎస్ఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో ఈ టెస్ట్ ఉంటుందన్నారు. ఆసక్తి గల విద్యార్థులు తమ గైడ్ టీచర్స్‌తో కలిసి సకాలంలో పరీక్షకు హాజరు కావాలని సూచించారు. వెంకట్రాం రెడ్డి, రవీంద్రకుమార్, జగదీశ్ ఉన్నారు.

జీపీ పాలకవర్గాలకు సన్మానాలు



సిరికొండ మండలకేంద్రంలో సర్పంచులతో ఎంపీపీ, ఎంపీటీసీలు



మంచిప్ప పాలకవర్గాన్ని సన్మానిస్తున్న నాయకులు

మోపాల్/ఇందల్వాయి/జక్రాన్‌పల్లి/సిరికొండ: గ్రామాల్లో జీపీ పాలకవర్గాల పదవీకాలం ముగిసింది. ఈసందర్భంగా నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని పలు మండలాలు, గ్రామాల్లో సర్పంచులకు, పాలకవర్గ సభ్యులకు గురువారం నాయకులు, గ్రామస్తులు సన్మానం చేశారు. అనంతరం గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి, ఎదురైన అనుభవాలను గ్రామస్తులతో పంచుతున్నారు. ఐదేళ్లపాటు సహకరించిన ప్రతిఒక్కరికి పాలకవర్గ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. జక్రాన్‌పల్లి మండలంలోని అర్గుల్ సర్పంచ్ గోర్త పద్మ, ఉపసర్పంచ్ గోర్త రాజేందర్‌లకు గొర్రె,మేకల పెంపకందారుల సంఘం సభ్యులు గొర్రె, మేకపిల్లలను బహూకరించారు. వారు ఐదు సంవత్సరాల పదవిని దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా గొర్రె, మేక పిల్లలను అందజేశారు. గొర్రె మేకల పెంపకందారుల సంఘం సభ్యులు బాజన్న, ముత్తెన్న, చిన్నారెడ్డి, నందుయాదవ్, చంద్రయ్య, పోతన్న, సంతోష్, ఎంపీపీ రమేష్ నాయక్, బీఆర్ఎస్ నాయకులు, సిరికొండ ఎంపీపీ సంగీతరాజేందర్, వైస్ ఎంపీపీ రాజన్న, సిరికొండ సొసైటీ చైర్మన్ గంగారెడ్డి, ఎంపీడీవో లక్ష్మీప్రసాద్, ఎంపీటీసీలు గంగారం, గంగవ్వ, ఏఈలు హైమద్‌హుస్సేన్, సాయినాథ్, హర్షత్, లక్ష్మీపతి, లక్ష్మీనారాయణ, నారాయణరెడ్డి ఉన్నారు.



న్యాల్‌కల్ గ్రామంలో..



నల్లవెల్లి గ్రామంలో..



అర్గుల్ గ్రామంలో..

మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలి

డిచ్‌పల్లి: స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ లాంటి మహనీయుల జీవితాలను యువత ఆదర్శంగా తీసుకుని, దేశభక్తిని అలవర్చుకోవాలని తెలంగాణ యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ వాసం చంద్రశేఖర్ పేర్కొన్నారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) తెలంగాణ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'యువజన వారోత్సవాలు' గురువారం ముగిశాయి. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థి దశ నుంచే క్రీడాపోటీల్లో పాల్గొనడం వల్ల యువతలో ఉన్న నైపుణ్యత వెలికివస్తుందన్నారు. ఏబీవీపీ పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు రెంజర్ల నరేష్, రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ మాట్లాడుతూ.. స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా జనవరి మొదటి వారంలో యువజన వారోత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం వారు విజేతలకు బహుమతులు అందజేశారు. నాయకులు శివ, మనోజ్ కుమార్, నాగరాజు, గొడుగు వెంకటకృష్ణ, నర్సయ్య, సాయికుమార్, సాయికృష్ణ, అనిల్, హరిక్రిష్ణ, ప్రమోద్, సచిన్, సురేష్, నరేష్, మహేష్, సతీష్ ఉన్నారు.



బహుమతులు అందజేస్తున్న అసోసియేట్ ప్రొఫెసర్ చంద్రశేఖర్, ఏబీవీపీ ప్రతినిధులు

అమరుల ఆశయ సాధనకు కృషి చేయాలి



మోపాల్(నిజామాబాద్‌రూరల్): అల్లూరి, భగత్‌సింగ్, ఆజాద్ చంద్రశేఖర్ ఆశయ సాధనకు యువత కృషి చేయాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ పిలుపునిచ్చారు. మోపాల్‌లో గురువారం పీవైఎల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో వేములపల్లి కిరణ్‌కుమార్ వర్ధంతి సందర్భంగా మండలస్థాయి కబడ్డీ, సైక్లింగ్, మ్యూజికల్ చైర్, బీడీలు చేయడం, తదితర పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈసందర్భంగా వనమాల కృష్ణ మాట్లాడుతూ.. సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, దోపిడీ, పీడనలకు వ్యతిరేకంగా కిరణ్ పోరాడారని గుర్తుచేశారు. సర్పంచ్ క్యాతం రవి, ఉపసర్పంచ్ ద్యాప రవి, వీడీసీ చైర్మన్ గ్యాదె జనార్ధన్, నాయకులు దమ్మడి గంగాధర్, నాయకులు వెంకన్న, సాయాగౌడ్, దండు గంగమల్లు, ముస్కె సుధాకర్, కచ్చా గంగారాం, మురళీ, నారాయణ, చిన్న గంగమల్లు, కర్నాటి సంధ్యారాణి, అమూల్య, లలిత, కర్క గణేష్, అషూర్, నవీన్, దండు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం



డిచ్‌పల్లి: మండలకేంద్రంలోని విక్టరీ హైస్కూల్ 35వ వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ సుజాత సురేష్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు ప్రదర్శించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్స్ ప్రారంభం




డిచ్‌పల్లి: ఘనపూర్ గ్రామంలోగల శివాలయంలో గురువారం ఎంపీటీసీ సవిత రామకృష్ణ హైమాస్ట్ లైటింగ్ ప్రారంభించారు. కాంగ్రెస్ నాయకులు షాదుల్ల, రాజేశ్వర్ హైమద్, లింబాద్రి, భజేందర్, వీడీసీ ప్రతినిధులు గణేష్‌రెడ్డి, తేజ, విజయ్, జగదీష్, గంగాధర్, సాయిలు రమేష్, యువకులు సాయినాథ్, రాజు రవి, గవస్కర్ దేవేందర్ పాల్గొన్నారు

తైక్వాండో క్రీడాకారుడికి సన్మానం




సిరికొండ: మండలంలోని లొంకతండాకు చెందిన అంతర్జాతీయ తైక్వాండో క్రీడాకారుడు వినోద్‌నాయక్‌ను గురువారం బంజారా శక్తి మూమెంట్ నాయకులు సన్మానించారు. వినోద్‌నాయక్ ఇటీవల థాయిలాండ్‌లో జరిగిన అంతర్జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో రజత పతకం సాధించారు. దీంతో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు రవినాయక్, రమేష్ నాయక్ వినోద్‌ను సన్మానించారు. ప్రవీణ్‌నాయక్, శరత్‌నాయక్ పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ



ధర్పల్లి: ధర్పల్లి సీఐగా భిక్షపతి గురువారం బాధ్యతలు తీసుకున్నారు. ఇది వరకు ఇక్కడ పనిచేసిన సైదా బదిలీపై గజ్వేల్‌కు వెళ్లారు. ఆయన స్థానంలో సిద్దిపేటలో కమ్యూనికేషన్‌లో సీఐగా పనిచేస్తున్న భిక్షపతి బదిలీపై వచ్చారు. కార్యాలయ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు.

ఢిల్లీకి తరలిన పీడీఎస్‌యూ నాయకులు



నిజామాబాద్‌అర్బన్: ఈనెల 3న ఢిల్లీలో నిర్వహించనున్న ధర్నాలో పాల్గొనడానికి గురువారం నిజామాబాద్ పీడీఎస్‌యూ నాయకులు ఢిల్లీకి బయలుదేరారు. నాయకులు జన్నారపు రాజేశ్వర్, కార్తిక్, సంతోష్, రవీందర్, వంశీ, నిఖిల్, రామకృష్ణ, మనోజ్, నిశాంత్ తదితరులు ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



నిజామాబాద్‌నాగారం: నగరంలో గురువారం జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను ఒలింపిక్ సంఘం కార్యదర్శి ఈగ సంజీవరెడ్డి ఆవిష్కరించారు. సంఘ ప్రతినిధులు విద్యాసాగర్‌రెడ్డి, సురేందర్, రాజేందర్, వెంకటేష్, ఈశ్వరరావు, సునీత, శ్యామ్, నరేందర్, అనురాధ, శ్రీలత, అజ్మత్‌ఖాన్, నరేంద్ర, నరేంద్రచారి, కవిత, భూపతి, మధుసుధన్, సురేష్, సంజీవరెడ్డి, జైపాల్, ప్రశాంత్ పాల్గొన్నారు.

జాతీయస్థాయి ఉపకార వేతనానికి ఎంపిక



సిరికొండ: తపాలా శాఖ ఆధ్వర్యంలో దీన్‌దయాళ్ స్పార్శ్ యోజన ద్వారా నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబర్చి సిరికొండ సత్యశోధక్ పాఠశాల విద్యార్థి నవ్యశ్రీ జాతీయ ఉపకార వేతనానికి ఎంపికైంది. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ నర్సయ్య గురువారం విద్యార్థినిని అభినందించారు. ఉపాధ్యాయులు గంగారెడ్డి, లింగం, రవి పాల్గొన్నారు.

జిల్లా ఒలింపిక్ సంఘం అసోసియేట్ ఉపాధ్యక్షుడిగా సంజీవ్‌రెడ్డి ఎన్నిక



నిజామాబాద్‌నాగారం: జిల్లా ఒలింపిక్ సంఘం అసోసియేట్ ఉపాధ్యక్షుడిగా గాదరి సంజీవ్‌రెడ్డిని ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు ఈగ సంజీవరెడ్డి తెలిపారు. నగరంలోని టీఎన్జీవోస్ భవన్‌లో జిల్లా ఒలింపిక్ కార్యవర్గ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి ఎంపికపై జిల్లా సెపక్‌తక్రా అధ్యక్షుడు కేశ వేణు, ఉపాధ్యక్షులు గడ్డం సతీశ్‌రెడ్డి, దీపిక, ల్యాబ్ గంగారెడ్డి, సంయుక్త కార్యదర్శులు గణేశ్, మీసాల ప్రశాంత్ కుమార్, కార్యనిర్వహణ కార్యదర్శి చామకూర బాగారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

పాఠశాలల తనిఖీ



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని పలు పాఠశాలలను గురువారం డీఈవో దుర్గాప్రసాద్ తనిఖీ చేశారు. కుమార్‌గల్లీ, గౌతమ్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలను డీఈవో సందర్శించి, విద్యార్థులతో మాట్లాడారు. మధ్యాహ్న భోజనం నాణ్యంగా అందించాలని సిబ్బందికి సూచించారు. హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు ఉన్నారు.

కేసీఆర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే



నిజామాబాద్‌నాగారం: హైదరాబాద్‌లో గురువారం అసెంబ్లీ స్పీకర్ సమక్షంలో గజ్వేల్ ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రమాణస్వీకారం చేశారు. ఈసందర్భంగా ఆయనను నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్తా కలిసి, శుభాకాంక్షలు తెలిపారు.

ఇంటి యజమానులు అనుమతి తీసుకోవాలి

ఖలీల్ వాడి: గల్ఫ్, పాస్‌పోర్ట్, ట్రావెల్స్ ఏజెంట్లకు ఇల్లు కిరాయికి ఇచ్చే ముందు సంబంధిత పోలీస్‌స్టేషన్లలో ఇంటి యాజమాన్యులు అనుమతి తీసుకోవాలని సీపీ కల్మేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. వారికి సంబంధించిన వివరాలను ఇంటి యాజమాని తీసుకోవాలని ఆయన తెలిపారు.

నియామక ఉత్తర్వులు ఇప్పించాలి



సుభాష్‌నగర్: రాష్ట్రంలో 61 ఏళ్లు నిండిన వీఆర్‌ఏల వారసులకు నియామకపు ఉత్తర్వులు ఇప్పించాలని వీఆర్‌ఏలు డిమాండ్ చేశారు. ఈమేరకు రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా గురువారం అదనపు కలెక్టర్ యాదిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. అంతకుముందు కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 3797, జిల్లాలో 401 మంది వీఆర్‌ఏలకు 61 ఏళ్లు నిండాయన్నారు. వారి వారసులకు చదువులను బట్టి జూనియర్ అసిస్టెంట్, రికార్డ్ అసిస్టెంట్, అటెండర్ క్యాడర్ నిర్ణయించి గతేడాది జులై 24న జీవో వెలువడిందని తెలిపారు. ఆరునెలలు కావస్తున్నా.. నియామక ఉత్తర్వులు ఇవ్వలేదని, దీంతో మానసికంగా, శారీరకంగా ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. 40 ఏళ్ల గ్రామస్థాయిలో రెవెన్యూ శాఖలో విధులు నిర్వహించామని, అనారోగ్యం కారణంగా విధులు నిర్వహించ లేకపోతున్నామని వివరించారు. జీవో ప్రకారం తమ వారసులకు ఉద్యోగాల నియామకపు ఉత్తర్వులు ఇప్పించాలని కోరారు. కార్యక్రమంలో వీఆర్‌ఏలు పెంటయ్య, ఆనంద్, పోశెట్టి, భూషణం, పోశెట్టి, గంగారాం, నీరడి భూమన్న, పెద్ద పోశెట్టి, పెంటమ్మ, గంగారాం, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

ఏఐసీటీఈ అనుమతులు తప్పనిసరి

తెయూ(డిచ్‌పల్లి): అన్ని కళాశాలలకు ఏఐసీటీఈ అనుమతులు తప్పనిసరి అని అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య ఘంటా చంద్రశేఖర్ అన్నారు. తెయూలో అన్ని కళాశాలల ప్రిన్సిపాళ్లతో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పాత కొత్త కళాశాలలకు ఏఐసీటీఈ గడువు ఈ నెల 7 వరకు పొడిగించినట్లు తెలిపారు. ఏఐసీటీఈ అనుమతులు లేని కళాశాలలకు వచ్చే ఏడాది నుంచి అనుబంధ గుర్తింపు ఇచ్చే ప్రసక్తి లేదన్నారు.

అంగన్‌వాడీల సమస్యల పరిష్కారానికి కృషి

నిజామాబాద్‌రూరల్: అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం, రెగ్యులరైజ్ కోసం రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి న్యాయం జరిగేలా చూస్తామని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఆలుక కిషన్ పేర్కొన్నారు. మండలంలోని శ్రీనగర్ గ్రామంలో గురువారం అంగన్‌వాడీ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా సంఘం ఆధ్వర్యంలో అంగన్‌వాడీ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి ఆలుక కిషన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వానికి సంపూర్ణ సహకారాన్ని అందజేసి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడతామన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల విషయాన్ని ప్రస్తావిస్తూ, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన సాలరీస్, గత 18 నెలలుగా పెండింగ్‌లో ఉన్న సప్లమెంటరీ పేమెంట్స్ అన్ని సకాలంలో మంజూరు చేయాలని కోరారు. అనంతరం ఆలుక కిషన్, సభ్యులను వారు సన్మానించారు. టీఎన్జీవో ప్రతినిధులు నేతికుంట శేఖర్, పోలశ్రీనివాస్, సతీష్, ఆకుల ప్రసాద్, సర్పంచ్ సురేందర్‌రెడ్డి, గంగా కిషన్, జాఫర్ హుస్సేన్, జాకీర్ హుస్సేన్, సంజీవయ్య, ఉమా కిరణ్, సతీష్, అంగన్‌వాడీ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు తార, జిల్లా కార్యదర్శి అనురాధ, ఉద్యోగులు పాల్గొన్నారు.



టీఎన్జీవోస్ నాయకులను సన్మానిస్తున్న అంగన్‌వాడీ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

ఆర్యవైశ్యులు సేవకు మారు పేరు

- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

సుభాష్‌నగర్: ఆర్యవైశ్యులంటే సేవకు మారు పేరని, హిందూ ధర్మాన్ని రక్షిస్తూ సమాజ సేవ చేయడంలో ముందుంటారని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. హైదరాబాద్‌లోని కర్మాన్‌ఘాట్ శ్రీలక్ష్మీ కన్వెన్షన్‌లో గురువారం రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా మాజీ మంత్రి టీజీ వెంకటేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆర్యవైశ్య నుంచి ఎన్నికైన ఏకైక ఎమ్మెల్యే నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అని అన్నారు. అనంతరం ధన్‌పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ.. ఆర్యవైశ్యులను ఏ ప్రభుత్వం ఆదుకోలేదని, ప్రధాని మోదీ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కల్పించారని గుర్తుచేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ, మాజీ రాజ్యసభ సభ్యులు గిరీష్ సంఘీ, బీజేపీ రాష్ట్ర నాయకులు చికోటి ప్రవీణ్, మహాసభ నాయకులు జితేందర్ శర్మ, రంగా నర్సింహా గుప్తా, నాగోళ్ల లక్ష్మీనారాయణ, ప్రభాకర్, సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



ధన్‌పాల్ దంపతులను సన్మానిస్తున్న ఆర్యవైశ్య మహాసభ సభ్యులు

సమాచారం..

నేడు నగరంలో విద్యుత్ అంతరాయం

నిజామాబాద్‌నాగారం: నగరంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ టౌన్ 3 వీరేశం ఒక ప్రకటనలో తెలిపారు. పవర్ హౌస్ సబ్‌స్టేషన్ నాగారం సెక్షన్ పరిధిలో ఫీడర్ లైన్లకు మరమ్మ తులు చేపట్టడంతో నేడు ఉదయం 8.00 గంటల నుంచి 11.00 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. నాగారం, రాజీవ్ గృహకల్ప నాగారం, పూజారి కాలనీ, డంపింగ్ యార్డ్, 80 క్వార్టర్స్, 300 క్వార్టర్స్, డ్రైవర్స్ కాలనీ, బీడీ వర్కర్స్ కాలనీ ప్రాంతాలలో విద్యుత్ కోత ఉంటుందన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	220	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	24	50	గాజరుగడ్డ	45	60
బెండకాయ	60	80	పచ్చిమిర్చి	40	70
జీరకాయ	50	80	దోసకాయ	20	40
దొండకాయ	45	60	ఆలుగడ్డ	15	30
జెర్రిసుకాయ	30	60	గోబిగడ్డ	20	40
కాకరకాయ	60	80	గోబిపువ్వు	20	40
వంకాయ	25	50	బీట్‌రూట్	25	50
పాలకూర	10	20	కరివేపాకు	60	80
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	30	50
పుదీనా	40	60	చిక్కుడుకాయ	30	60
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	64,700	వెండి (కిలో)	76,500
22 క్యారెట్స్	59,662		

– నిజామాబాద్ బిజినెస్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్ (తెలుగు) - 10.30, 1.30, 4.30, 7.30, 10.30
స్క్రీన్-2	కిస్మత్ (తెలుగు) - 10.30, గేమ్ ఆన్ (తెలుగు) 1.25, హ్యాపీ ఎండింగ్ (తెలుగు) 4.30, ధీర (తెలుగు) 7.20, బూట్‌కట్ బాలరాజు (తెలుగు) 10.20
స్క్రీన్-3	ధీర (తెలుగు) -10.40, హనుమాన్ (తెలుగు) - 1.30, 4.30, 7.30, 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్ (తెలుగు) - 12.20, 6.50, ఫైటర్ (హిందీ) -3డీ- 3.15, 9.45
స్క్రీన్-2	ఫైటర్ (హిందీ) -3డీ- 11.45, హనుమాన్(హిందీ) -3.20, 6.40, 10.00
స్క్రీన్-3	కిస్మత్ (తెలుగు) - 10.40, గేమ్ ఆన్ (తెలుగు) 4.35, అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్ (తెలుగు)-10.40
స్క్రీన్-4	ధీర (తెలుగు) - 10.25, 7.20 బూట్‌కట్ బాలరాజు (తెలుగు) - 4.10, కిస్మత్ (తెలుగు) 10.00
దేవి	హనుమాన్ (తెలుగు)
నటరాజ్	కిస్మత్ (తెలుగు)
లలితామహల్	గుంటూరు కారం(తెలుగు)
విజయ్	అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్(తెలుగు)